ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

సంపుటి : 16 సంచిక : 066 శనివారం 19-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

# సమన్వయంతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం : పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

**మల్హార్, ప్రత్యక్ష సాక్షి**

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి బాబూరావు అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో క్రాంతికుమార్, తహసీల్దార్ రవికుమార్, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# చిన్నారులు, నవజాత శిశువుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం..

## హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ శతాబ్ది గిరి



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ ఉమ్మడి జిల్లా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా చిన్న పిల్లల తల్లి దండ్రుల కోసం ఒక అద్భుత మైన అవకాశం అందుబాటు లోకి వచ్చిందని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ వైద్యులు, జి. ప్రవీణ్ కుమార్, కన్సల్టెంట్, నియోనాటాలజిస్ట్, డాక్టర్ శతాబ్ది గిరి కార్డియాల జిస్ట్ తెలిపారు. నవజాత శిశువులు, చిన్నారుల ఆరోగ్య సమస్యల నివారణార్థం ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను అందించ నున్నట్లు వారు వెల్లడించారు. ఈ మేరకు హనుమకొండలోని యశోద క్లినిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వివరించారు.

ఈ వైద్య శిబిరంలో హైదరా బాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని వైద్య సలహాలు, సంప్రదింపులు అందించనున్నారు. ప్రతి నెల మూడవ గురువారం రోజున హనుమకొండలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్, జి. ప్రవీణ్ కుమార్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్, డాక్టర్ శతాబ్ది గిరి వైద్యులు అందుబాటులో ఉంటారు. ఈ క్రింది సెల్ నెంబర్లను 96183 28673, 9247565105 సంప్రదించగలరు. నవజాత శిశువుల సమస్యలు, నెలలు నిండకుండా పుట్టడం (ప్రీమె చ్యూరిటీ), పుట్టుకతో వచ్చే శ్వాసకోశ సమస్యలు, తక్కువ బరువుతో జన్మించిన శిశువుల సంరక్షణపై ప్రత్యేక వైద్య సల హాలు, పిల్లల గుండె సంబంధిత సమస్యలు,చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే గుండె లోపాలు,ఇతర కార్డియాక్ సమస్యల నిర్ధారణ, నిపుణు లైన కార్డియాలజిస్ట్ చేత వైద్య సేవలు పొందవచ్చునని వారు తెలిపారు.వరంగల్, హనుమ కొండ పరిసర ప్రాంతాల తల్లి దండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ పిల్లల ఆరోగ్య భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సిబ్బంది వి.కె. రెడ్డి, చంద్రకాంత్, మహేష్, విజయ్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో మరిచిపోయిన బంగారం, నగదు ఉన్న పర్సును పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్..



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

జగిత్యాల పట్టణం ఈరోజు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో తన పర్సును ఆటోలోనే మర్చిపోయారు. ఆ పర్సులో సుమారు అర తులం బంగారం, రూ.1,000 నగదు మరియు ఇతర ముఖ్యమైన కార్డులు ఉన్నాయి. అయితే, ఆ పర్సును గుర్తించిన ఆటో డ్రైవర్ పడాల సురేష్, నివాసం చల్గల్ గ్రామం, జగిత్యాల రూరల్ మండలం, తన నిజాయితీని చాటుకుంటూ ఎలాంటి స్వార్థం లేకుండా పర్సును జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీ పి. కరుణాకర్ గారికి అప్పగించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది వివరాలను పరిశీలించి, పర్సును టౌన్ హెడ్ కానిస్టేబుల్ డి. మోహన్ గారి చేతుల మీదుగా సంబంధిత బాధిత మహిళకు సురక్షితంగా అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీ పి. కరుణాకర్ గారు ఆటో డ్రైవర్ పడాల సురేష్ నిజాయితీ, ఔదార్యాన్ని అభినందిస్తూ, ప్రజల్లో ఇలాంటి మంచి విలువలు, సామాజిక బాధ్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. నిజాయితీకి ఇదే నిదర్శనం–బాధ్యతాయుత పౌరుడిగా వ్యవహరించిన ఆటో డ్రైవర్ పడాల సురేష్‌కు జగిత్యాల టౌన్ పోలీసుల అభినందనలు .

# వైఎస్ఆర్‌నగర్ గుడిసెవాసుల సమస్యలపై సమావేశం..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**



కాజీపేట వై ఎస్ ఆర్ నగర్‌లో వీకర్ సెక్షన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వైయస్సార్ నగర్ గుడిసెవాసులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ, వీకర్ సెక్షన్ అధ్యక్షుడు పసునూరి మనోహర్, హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అంకూస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ రజాలి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గుడిసెవాసులు గత 25 సంవత్సరాలుగా అక్కడ నివాసం ఉంటున్నారని, వారి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ భూమి, సీలింగ్ భూమి, ప్రొహిబిటెడ్ భూమి లేదా ప్రైవేట్ భూమి అనే అంశాలతో సంబంధం లేకుండా, అక్కడ దీర్ఘకాలంగా నివాసం ఉంటున్న పేద గుడిసెవాసుల ఇళ్ల సమస్యను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిష్కరించాలని తీర్మానం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సీలింగ్ భూములకు సంబంధించి చేసిన ప్రకటన నేపథ్యంలో, గుడిసెవాసుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

అదేవిధంగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినప్పటికీ, పేదలకు స్థలాల కొరత ప్రధాన సమస్యగా ఉందని సమావేశంలో చర్చించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం కేటాయించిన నిధులతో అవసరమైన చోట స్థలాలను కొనుగోలు చేసి, అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ తీర్మాన పత్రాన్ని త్వరలో గౌరవ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారిని కలిసి అందజేసి,"== నగర్ గుడిసె వాసులకు ప్రభుత్వం అండగా నిలిచి, వారి నివాస సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశం అనంతరం గుడిసెవాసులు మరో ప్రధాన సమస్యను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. గుడిసెలను ఖాళీ చేయించేందుకు కొంతమంది వ్యక్తులు గుంపుగా తిరుగుతూ, అక్కడ నివసిస్తున్న మహిళలు, చిన్నపిల్లలు మరియు కుటుంబాలను భయాందోళనలకు గురిచేస్తున్నారని వారు తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి, గుడిసెవాసులకు భద్రత కల్పించే విధంగా పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని కోరాలని నిర్ణయించారు. అలాగే సమస్యను పరిశీలించి, గుడిసెవాసులకు రక్షణ కల్పించే విధంగా ఒక చట్టపరమైన రక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. గుడిసెవాసులను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే, చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను కోరుతూ, వారికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని సమావేశం తీర్మానించింది.. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రహమతుల్లా మహమ్మద్, నీరటి సాయిరాజ్, గుమ్ముల రవి,ఎర్ర రామకృష్ణ, కొలిపాక బిక్షపతి, శనిగరపు సతీష్, నీరటి పావని, కాదశి సులోచన, నీలటి పుష్ప, శనిగరపు లక్ష్మి, జానపట్ల మంజుల, జానపద సాయికుమార్, ఎండి యాసిన్, ఎండి రజాక్, బొల్కొండ గౌతమ్,బొక్క రమేష్, బన్న సాంబయ్య, సుందర్, పసునూరి బిక్షపతి, కొండపోగు రవి, విజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేయి స్తంభాల దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష గణపతి నామాలతో ఘనంగా లక్ష పుష్పార్చన..



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో 5వ రోజు నిత్యహ్నిక కార్యక్ర మాలు నిర్వర్తించి ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు ఉదయం ఉత్తిష్ఠ గణపతికి కాకతీయుల కాలం నాటి ప్రాచీన కోనేరు తీర్థ బిందాభిషేకం గందోధికాభిషేకం నిర్వర్తించి స్వామి వారిని శుక్రవారం సర్ప గణపతిగా అలంకరించి శ్రీ సూక్త గణపతి అధర్వణ మూలమంత్ర యుక్తం గా ప్రముఖ శివ భక్తురాలు మంజుల అందించినటువంటి ఆంధ్ర రాజధాని అమరావతి లో గల కాలేశ్వరరావు మార్కె ట్ నుండి తెప్పించిన మల్లె గులాబీ చామంతి ఎర్రగురావి పసుపు గులాబీ లక్ష గణపతి నామాలతో లక్ష పుష్పార్చన నిర్వర్తించడం జరిగినది. అనంతరం స్వామివారిని పద్మ వాహనంపై వాహన సేవ నిర్వర్తించడం జరిగినది ప్రతి మనిషికి కావలసి ఉన్న వివిధ శక్తులు ఇచ్ఛాశక్తి జ్ఞాన శక్తి క్రియాశక్తి అటువంటి శక్తులను ప్రసాదించే మూర్తి సర్ప గణపతి కావున ఈ స్వామి అనుగ్రహం వలన సంతాన దోషాలు సర్వ మునైన శక్తులు లభించుట మరియు కోరిన కోర్కెలు, తీరును సంతానం సౌభాగ్యం సమృద్ధిగా జరుగును పురాణ వాచా ఈరోజు పూజా దాతలు గా ప్రముఖ వస్త్ర వ్యాపారి మహేంద్ర కపూర్,రాజ్ కరాని ఉభయ దాతలుగా వ్యవహరిం చారు. నీరాజన మంత్రపుష్పాల అనంతరం చిత్రాన్న నైవేద్యం సమర్పించి ఆలయ ప్రాంగణం లో లోక కళ్యాణార్థం గణపతి నవగ్రహ సహస్ర మోదకము లతో మహాలక్ష్మి యాగం భక్తులకు ధన అభివృద్ధి జరగాలని మహాలక్ష్మి యోగం సంభవిం చాలని యజ్ఞ్యాధి కార్యక్రమాలు నిర్వర్తించడం జరిగినది వందలాదిమంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది సాయంకాల సమయంలో దేవులపల్లి శ్రీవిద్య గారి శిష్య బృందంచే కూచి పూడి నృత్య ప్రదర్శన నిర్వర్తించడం జరిగినది. ఈరోజు శుక్రవారం కావడంతో వేలాదిగా భక్తులు దేవాలయాన్ని సంద ర్శించి గణపతి నామ స్మరణ చేస్తూ స్వామివారిని దర్శించు కున్నారు సాయంకాల సమ యంలో కూడా పూజ అనంతరం ప్రసాద వితరణ గావించ డం జరిగినది ఆలయ ఈవో డి అనిల్ కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. గంగపుత్ర సంఘం జిల్లా నాయకుడు గరిగ అశోక్, అంబటి రాజు, ఈ అన్నదాన సేవలో పాల్గొని సేవలందించారు..

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థులు..


**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**



విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య ద్వారా చాలా విషయాలు చర్చించవచ్చని ఉ తెలుపవచ్చని మరియు పలు పోటీ పరీక్షలకు సైతం ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు జిల్లా స్థాయి సౌత్ సైన్స్ డ్రామ పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ద్వారా విద్యార్థులకు ఎన్నో విషయాలు ప్రధానంగా పరిశోధనాత్మకంగా వ్యవహరించడానికి చాలా ఉపకరిస్తుందని మరియు దాని లోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా తెలుసుకోవడం ద్వారా సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని మరియు నూతన విషయాలను ఆవిష్కరింప చేయవచ్చని వారు చెప్పారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉ విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి స్పెషల్ - యంత్రాలకే పూజా దినం..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో గురువారం రాత్రి సోయల్ బిల్డర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జన్మదిన సందర్భంగా విగ్రహాన్ని కూర్చుండబెట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సోయల్ మాట్లాడుతూ చేతిలో సుత్తి పట్టిన ప్రతి కార్మికుడికి, డ్రాయింగ్ బోర్డు ముందు కూర్చున్న ప్రతి ఇంజనీర్ కి నేడు పండగ రోజు.దేవతల దివ్య శిల్పి, అయిన శ్రీ విశ్వకర్మ భగవానుడి జయంతి నేడు ఘనంగా జరుగుతోంది. పురాణాల ప్రకారం కృష్ణుడి ద్వారకా నగరం దగ్గర్నుంచి పాండవుల ఇంద్రప్రస్థం వరకు, దేవతల అస్త్రాల దగ్గర్నుంచి బంగారు లంక వరకు నిర్మించింది ఆయనే. అందుకే ఆయనను మొట్టమొదటి ఇంజనీర్ అంటారు.ప్రతి ఏటా కన్యా సంక్రాంతి రోజున ఈ పండగ వస్తుంది. ఈ ఏడాది 2026 సెప్టెంబర్ 17, గురువారం నాడు విశ్వకర్మ పూజ జరుపుకుంటున్నారు. సూర్యుడు కన్యా రాశిలోకి ప్రవేశించే సమయం ఉదయం 7:58 గంటలకు అని పంచాంగం చెబుతోంది. ఇది చంద్రుడి తిథుల మీద కాకుండా సూర్యుడి గమనం మీద ఆధారపడే అరుదైన పండగ. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా ఫ్యాక్టరీలు, వర్క్ షాపులు, గ్యారేజీలు, భవన నిర్మాణ ప్రాంతాల్లో ఇవాళ మిషన్లకు సెలవు , పూజే పూజ. 1831 కార్మికులు తమ పనిముట్లు, యంత్రాలను శుభ్రం చేసి, పసుపు కుంకుమలతో అలంకరించి పూజ చేస్తారు. తమ వృత్తికి, నైపుణ్యానికి, భద్రతకు, అభివృద్ధికి ఆశీస్సులు కోరుకునే రోజు ఇదే. నిజమైన మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తి అంటే ఇదే.విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కూడా జరుగుతున్నాయి.యంత్రాన్ని నమ్ముకున్న ప్రతి చేతికి విశ్వకర్మ ఆరాధ్య దైవంగా భావిస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో పోతంగల్ మాజీ సర్పంచ్ వర్ని శంకర్, డాక్టర్ విజయ్, సోయల్ బిల్డర్, మేస్త్రి లు తదితరులు పాల్గొన్నారు

# చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలి : తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి

**మల్హార్, ప్రత్యక్ష సాక్షి**



చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి అన్నారు. తాడిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలు, ఎంపికలు ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రారంభించిన బండి స్వామి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సిహెచ్. తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉర్సు చెరువు ప్రాంతాన్ని టాంక్ బండ్‌గా తీర్చిదిద్దాలి..

## తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం విజ్ఞప్తి..




**ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి**

చారిత్రాత్మక వరంగల్ మహా నగరంలో ఉన్న ఉర్సు చెరువు ముందు ప్రాంతాన్ని టాంక్ బండ్ మాదిరిగా మార్చి పర్యా టక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను కలిసి వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు. ఈ అహ్లాదకర ప్రదేశంలో హైదరాబాద్ వంటి ప్రసిద్ధ నగరంలో ఉన్న ట్యాంక్ బండ్,ఉప్పల్ రామంతాపూర్ చెరువు ముందు ప్రాంతాలలో వివిధ సంఘ సంస్కర్తలైన మహనీయుల విగ్రహాలను నెలకొల్పిన నేపథ్యంలో పర్యాటకంగా ఏ విధంగా ఆ ప్రాంతాలు అభివృద్ధి సాధించాయో అదే విధంగా వరంగల్ మహా నగరంలో ఉన్న ఉర్సు చెరువు ముందు ప్రాంతా న్ని పర్యాటక ప్రాంతంగా చేసి మహనీయుల విగ్రహాలను నెలకొల్పి వారి స్ఫూర్తిని భావి తరాలకు అందించాలని కోరారు. మా జాతి ఆరాధ్య దైవం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని, మా జాతి ప్రముఖ వ్యక్తి, తెలంగాణ సిద్ధాంతకర్త దివంగత డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని కూడా ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయా లని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పెందోట సురేష్ కుమార్, వీణవంక సదానందం,రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,సిద్దోజు వీరన్న తదితరులు ఉన్నారు.

# అన్నదానం మహాదానం ప్రారంభించిన మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్ అజయ్ కుమార్..




**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్ లో శుక్రవారంవినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఆయన కొబ్బరికాయ కొట్టి మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్అజయ్ కుమార్హా ప్రారంభించారు అంతకుముందు ఆయన ప్రత్యేక వినాయక పూజలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం అనేది ఒక మహాత్కార్యం అని అన్ని దానలల్లో అన్నదానం మాత్రమే గొప్ప దానం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డిహాహాప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్ న్యాయవాదులు కంతి మోహన్ రెడ్డి వడ్డేపల్లి శ్రీనివాసన్ జిల్లా వెంకటేశ్వర్లు గంద్ర ప్రవీణ్ రావు పుప్పాల రాంభూపాల గడ్డం శంకర్ రెడ్డిహాహాబద్దం లక్ష్మా రెడ్డి పోలకొండ దయాకర్ వర్మ, బోడ లక్ష్మణ్, పుప్పాల భానుమూర్తి తోగిటి రాజశేఖర్ ఓగులపు శేఖర్ పుప్పాల లింబాద్రి ఎలాముల రాంబాబు, పసునూరి సుదర్శన్ తెడ్డు ఆనంద్హాహాతేలు ప్రతాప్ మెడి చెల్మల సుమలత మామిడిపల్లి విజయలక్ష్మి, కాజీపేట స్రవంతిహాహావెల్మల స్వప్న రాణి రజిత బిగుల్లా శంకర్ వాల్గొట్ మహేష్ వెంకటేష్ యుగంధర్ రాజశేఖర్ సత్యనారాయణ అశోక్ సంజయ్ కోర్టు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సర్వసభ్య సమావేశం

## అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతుల సమన్వయంతో మండల అభివృద్ధిపై చర్చ



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ గ్రామాల సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ శాఖల అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, రైతులకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించినట్లు అధికారులు తెలిపారు. ప్రజాప్రతినిధులు తమ గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత శాఖల అధికారులు వాటిపై వివరాలు వెల్లడించారు. రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలతో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధానాలపై కూడా సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సమావేశంలో సూచించరూ. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఏ ఈ ఆదర్శ గౌడ్



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కారేగాం గ్రామంలో శుక్రవారం రోజున కొత్తగా చేయూత పెన్షన్ కోసం అప్లై చేసుకున్న వారికి మండల వ్యాప్తంగా వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఏఈ ఆదర్శ్ గౌడ్ స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆగస్టు 9 నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. సెప్టెంబర్ 1 నుండి క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రారంభించాలని (ఎస్ ఈ ఆర్ ఐ) నుండి ఆదేశాలు వచ్చాయి.

ప్రతి అర్హుడి ఇంటికి వెళ్లి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తున్నాం. ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన 'చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్' ద్వారా లైవ్ ఫోటో, వివరాలు అప్లోడ్ చేస్తున్నాం ప్రస్తుతం వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా, థలసేమియా బాధితులకు మాత్రమే ఈ విడతలో పెన్షన్లు ఇస్తున్నారు.

లబ్ధిదారులు సిద్ధం చేసుకోవాల్సిన పత్రాలు

1. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్

2. సంబంధిత కుల, ఆదాయ, వితంతు / ఒంటరి మహిళ సర్టిఫికేట్ 3. బ్యాంక్ పాస్ బుక్ సర్టిఫికేట్ల సమస్యతో చాలా మంది ఇబ్బంది పడుతుండటంతో ప్రభుత్వం వెరిఫికేషన్ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించింది. వచ్చే నెల మొదటి వారంలో అర్హుల జాబితా ఫైనల్ చేసి, దసరా పండుగ కానుకగా కొత్త పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 919 డి కాబట్టి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనే అందుబాటులో ఉండి, అధికారులకు సహకరించాలని ఏఈ ఆదర్శ్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో కారేగాం గ్రామ సర్పంచ్ నరహరి సునీల్, గ్రామపంచాయతీ సెక్రటరీ క్యా కప్ప, కారోబార్ నరహరి కిరణ్, పాల్గొన్నారు

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది

## మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబ టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆశీస్సులతో పదవులు పొందిన... రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శిగా ఎన్నికైన ఆరెల్లి కిరణ్ గౌడ్, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం చైర్మన్ గా వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గా గుండ రాజు వీరి నియామక పట్ల చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గం తరుపున వారికి సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పథకాలను, మంథని నియోజకవర్గంలో, మంథని మున్సిపల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆరెల్లి కిరణ్ గౌడ్ కి సూచించారు, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ చైర్మన్ వంగల తిరుమలేష్ శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గుండ రాజు కు రాబోయే పుష్కరాలను విజయవంతం చేయాలని, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని శ్రీ లక్ష్మీనారాయణ ఆలయం వద్ద ఏ పండుగ జరిగిన భక్తులు ఎక్కువగా ఉంటారు కాబట్టి తగిన భద్రతలు చేపట్టి, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లకు చెప్పడం జరిగింది.

మీ ముగ్గురికి కూడా మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబు మా పాలకవర్గం కూడా మీకు ఎల్లప్పుడూ మద్దతు గా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి ఆరెల్లి కిరణ్ గౌడ్, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గుండ రాజు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరానికి స్పందన..

**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు కుర్మపల్లి లో కౌన్సిలర్ వేనంక శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వార్డ్ ప్రజలకు ,బీపీ షుగర్, హిమాగ్లోబిన్ డెంగ్యూ, మలేరియా, ఎన్సీడీ స్క్రీనింగ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వేనంక శ్రీనివాస్, డాక్టర్స్ స్పందన స్వర్ణలత మాట్లాడుతూ దోమల నివారణకు ఇంటి పరిసరాలలో నీరు నీల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో పనికిరాని పాత్రలు, టైర్లు, బకెట్లు, కొబ్బరి బొండాలు వాటిలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత, శరత్ బాబు ఆశా వర్కర్ రాధిక, నాయకులు కదారి కుమారస్వామి, బండ శ్రీనివాస్, మహేష్, దొడ్డి రమేష్, మిడిదొడ్డి చంద్రయ్య ప్రజలు పాల్గొన్నారు.



# బాలాజీ స్వీట్ హౌస్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం కార్యక్రమం..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి: పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్ ఆధ్వర్యంలో 39వ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్ హౌస్ యజమాని బాలాజీ ఆరసవాలి బాలాజీ మాట్లాడుతూ మందమర్రి ప్రజల అండదండలతో 39 ఏళ్లుగా గణపతి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బాలాజీ స్వీట్ హౌస్ ప్రారంభించిన నాటి నుంచి తమను ఆదరిస్తున్న పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ తమపై ఉండాలని ఆకాంక్షించారు.గణనాథుడికి రూ.1.08 లక్షల విలువైన మాల అలంకరణ చేయడం ఆనందంగా ఉందన్నారు. బాలాజీ స్వీట్ హౌస్ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# మెట్‌పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘంలో గణనాధునికి ప్రత్యేక పూజలు..





**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం వారి ఆధ్వర్యంలోశుక్రవారం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు అలాగేహావిశ్వ కర్మ జయంతి సందర్భంగా జెండాను మనుమయ సంఘ అధ్యక్షులు కొండ మురళి ఆవిష్కరించారు విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని గణనాధుని ఆశీర్వాదాలు తీసుకున్నారు ఆ తరువాత అన్న ప్రసాద వితరణ కావించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్ కోశాధికారి మద్దెనపల్లి స్వామి ఉపాధ్యక్షులు ఎదులాపురం కుమార్ మ్యాడపు శ్రీనివాస్ గడిపెల్లి కృష్ణమూర్తిగౌరవ అధ్యక్షులు మ్యాడపు అశోక్హాహాకొడిమ్యాల వెంకటస్వామి మరియు ఏలేశ్వరం రాజన్న గడిపెల్లి భూమేశ్వర్ మండలోజీ గంగాధర్ మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌ను ఘనంగా సన్మానించిన మంథని రెడ్డి సంక్షేమ సంఘం..

**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**


పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవన్‌లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు భాగంగా శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సాదరంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎమ్మెస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ నెంబర్, లంబు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మిరియాల ప్రసాదరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, కేకే రెడ్డి, మురళీధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పి రమేష్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం మహిళలు నాయకులు, సభ్యులు, మరియు మాజీ వైస్ ఎంపీపీ గట్టయ్య, స్థానిక భక్తి గాయకుడు రావి కంటి మనోహర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వే కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్..

**ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి )**

సర్వే కార్యక్రమంలో భాగంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు అందిస్తూ దత్తాత్రయ కాలనీ లోని సాయిబాబా టెంపుల్ లో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్-మ్యాపింగ్ కేటగిరీల్లో ఉన్న ఓటర్లకు బీఎల్‌వోలు నోటీసులు అందించి, వివరాలను యాప్‌లో నమోదు చేస్తారని అన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు వారికి సంబంధించిన ధ్రువపత్రాలతో హాజరై మ్యాపింగ్ పక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా కూడా వారికి ఇచ్చిన నోటీసులో పేర్కొన్న పత్రాలు అప్లోడ్ చేసే అవకాశం ఉందని తెలియజేశారు. నోటీసు వచ్చినంత మాత్రాన ఓటు తొలగదని, అర్హులైన ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఓ ముస్తఫా, బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఎలు తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి ఉన్నత పాఠశాలలో సైబర్ ఒలింపియాడ్ పరీక్ష నిర్వహణ

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రిసింగరేణి ఉన్నత పాఠశాలలో సైబర్ ఒలింపియాడ్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు మొత్తం 48 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యారు. దీంతో 47 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై పరీక్ష రాశారు.విద్యార్థుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు సైబర్ ఒలింపియాడ్ వంటి పరీక్షలు ఎంతో ఉపయోగకరమని పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేశారు.



# వాయిదా వేద్దాం..



ప్రస్తుత డిజిటల్ యుగంలో.. చాలామంది స్మార్ట్‌ఫోనే ప్రపంచంగా బతికేస్తున్నారు. ఉదయం లేవగానే.. ఫోన్‌ను చేతిలోకి తీసుకుంటున్నారు. మంచం మీదినుంచే.. సోషల్ మీడియా మెసేజ్‌లు, తాజా వార్తలను తనిఖీ చేస్తున్నారు. అయితే, ఈ అలవాటు మెదడు పనితీరుపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన న్యూరో సైంటిస్ట్‌లు హెచ్చరిస్తున్నారు. ఉదయాన్నే ఫోన్‌లో తలదూర్చడం వల్ల.. ఆలోచనా విధానం, సృజనాత్మక సామర్థ్యం దెబ్బతింటుందని చెబుతున్నారు. ఉదయం మేల్కొన్న తర్వాతి మొదటి 15-20 నిమిషాలు మెదడుకు చాలా ముఖ్యమైన సమయం. అప్పుడే మెదడు 'పీక్ న్యూరోప్లాస్టిక్ మోడ్'లోకి ప్రవేశిస్తుంది. అంటే.. ఏదైనా నేర్చుకోవడానికి, మార్పులను స్వీకరించడానికి మెదడుకు ఉండే సామర్థ్యం. రాత్రంతా నిద్రలో ఉండి.. ఉదయాన్నే మేల్కొన్నప్పుడు ఈ సామర్థ్యం అత్యధిక స్థాయిలో ఉంటుందట. కాబట్టి, ఏదైనా ప్రేరణ కలగడానికి, దృష్టిని మెరుగుపరుచుకోవడానికి, లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, సృజనాత్మకంగా ఉండటానికి.. మెదడుకు ఇదే సరైన సమయమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కానీ, ఆ సమయంలో ఫోన్‌తో గడపడం వల్ల.. మెదడు సృజనాత్మక ఆలోచనలపై ప్రభావం పడుతుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా.. ఉదయాన్నే ఏదైనా ఇబ్బందికర సమాచారం, వార్తల గురించి విన్నప్పుడు మెదడు 'హై అలర్ట్' మోడ్‌లోకి వెళ్తుందట. మంచం మీదినుంచి లేవడానికి ముందే.. మెదడులో ఆందోళన, ఒత్తిడి పెరుగుతుందట. దీనిని నివారించడానికి '20 నిమిషాల ట్రిక్'ను అనుసరించాలని చెబుతున్నారు. నిద్ర లేచిన వెంటనే కాకుండా ఫోన్‌ను చూడటాన్ని 20 నిమిషాలు ఆలస్యం చేయాలని చెబుతున్నారు. మొదటి 20 నిమిషాలు ప్రశాంతంగా, సానుకూలంగా ఏదో ఒక పనిచేయాలని సూచిస్తున్నారు. చిన్నపాటి ఎక్సర్‌సైజ్‌లు చేయడం, రోజువారీ చేయాల్సిన పనుల లిస్ట్‌ను తయారు చేసుకోవడం, ప్రధాన లక్ష్యాల గురించి ఆలోచించడం చేయాలని అంటున్నారు. ఈ చిన్న మార్పు.. మెదడుపై సానుకూల ప్రభావం చూపుతుందనీ, ఏకాగ్రత, సంతోషం పెరుగుతాయనీ చెబుతున్నారు.

# వేళ్ల మధ్య దురద, పగుళ్లు ఇలా పోగొట్టుకోండి..



వర్షాకాలం వచ్చిందంటే చాలు, వాతావరణంలో తేమ పెరిగి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వీటిలో సాధారణంగా కనిపించే ఒక సమస్య కాలి వేళ్ళ మధ్య ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా పాదం పగుళ్లు. దీనివల్ల చాలాసార్లు కాలి వేళ్ళ మధ్య విపరీతమైన దురద వస్తుంది, చర్మం పగులుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే చాలు.

ఆవాల నూనె, వెల్లుల్లి : 2-3 వెల్లుల్లి రెబ్బలను ఆవాల నూనెలో వేసి వేడి చేయాలి. చల్లారిన తర్వాత ఈ నూనెను కాలి వేళ్ళ మధ్య రాయాలి. ఆవాలు, వెల్లుల్లిలో ఉండే యాంటీ-ఫంగల్, యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు పగుళ్లను, ఇన్‌ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి. ఈ పద్ధతిని సాధారణంగా చాలా మంది ఉపయోగిస్తారు.

రావి చెట్టు బెరడు నీరు : రావిచెట్టు ఎండుబెరడునునీటిలో మరిగించాలి. ఆ గోరువెచ్చని నీటితో రోజుకు రెండుసార్లు 10-15 నిమిషాల పాటు పాదాలను కడగాలి. రావి బెరడులో యాంటీసెప్టిక్ గుణాలు ఉంటాయి, ఇవి గాయాలను, ఇన్‌ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి.

పసుపు, కొబ్బరి నూనె : 1 చెంచా పసుపులో కొద్దిగా కొబ్బరి నూనె కలిపి పేస్ట్‌గా చేసి, పగుళ్లు లేదా ఇన్‌ఫెక్షన్ ఉన్న చోట రోజుకు రెండుసార్లు రాయాలి. పసుపు ఇన్‌ఫెక్షన్లను తొలగిస్తుంది కొబ్బరి నూనె తేమను అందించి చర్మం పొడిగా మారకుండా చూస్తుంది.

వేప ఆకుల మరిగించిన నీరు : 10-15 వేప ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటితో రోజుకు రెండుసార్లు పాదాలను కడగాలి. వేపకు శక్తివంతమైన యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలు ఉన్నాయి, ఇవి చర్మ సమస్యలను దూరం చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి.

# లక్షణాలు గుర్తిస్తే.. ప్రమాదం దూరం

క్యాన్సర్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా క్యాన్సర్ మహమ్మారి అందర్నీ ప్రమాదంలోకి నెట్టేస్తున్నది. అయితే క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ప్రమాదాన్ని తగ్గించొచ్చు. సరైన సమయంలో వైద్యం తీసుకుంటే ప్రాణాపాయస్థితి నుంచి బయటపడి, సాధారణ జీవితం గడపొచ్చు. చాలామంది క్యాన్సర్ లక్షణాలపై అవగాహన లేక సమస్యను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ పది లక్షణాలను గమనించి, వెంటనే వైద్యుణ్ని సంప్రదిస్తే.. ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చు.

అకస్మాత్తుగా బరువు తగ్గడం: ఒకే నెలలో నాలుగైదు కిలోలు తగ్గుతున్నారంటే జాగ్రత్త పడాలి. కిలోల కొద్దీ బరువు ఒకేసారి తగ్గితే, అది కడుపు, అన్నవాహిక, ఊపిరితిత్తులు, క్లోమ క్యాన్సర్ లక్షణం కావచ్చు.


ఎక్కువ అలసట: చిన్నచిన్న పనులకే ఎక్కువగా అలసిపోతున్నా, అది క్యాన్సర్ లక్షణం కావచ్చు. లుకేమియా లేదా లింఫోమా వంటి బ్లడ్ క్యాన్సర్లలో కూడా ఈ లక్షణం ఉంటుంది.

కణితులు: మెడ, చంక మొదలైన చోట్ల కొత్తగా గడ్డలు కనిపించినా, లేదాచిన్న గడ్డలుగట్టిపడినా,పెద్దగాపెరిగినా వెంటనేడాక్టర్‌ను సంప్రదించాలి. అదిరొమ్ము,వృషణాలు,శోషరస సంబంధితక్యాన్సర్ కావచ్చు.

చర్మం-పుట్టుమచ్చల్లో మార్పు: కొత్త పుట్టుమచ్చలు పుట్టుకురావడం, పాత మచ్చల రంగు, పరిమాణంలో మార్పులు, వాటిలోంచి రక్తం రావడం లాంటివి క్యాన్సర్ లక్షణాలుగా చెబుతారు. అందుకే చర్మ సమస్యలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయొద్దు.

బ్లీడింగ్ ప్రమాదమే: మూత్రం, మలం, వాంతి, దగ్గులో రక్తం కనిపిస్తే, వెంటనే అప్రమత్తం అవ్వాలి. అవన్నీ మూత్రాశయ, పెద్దపేగు, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు దారితీసే అవకాశాలు ఉంటాయి.

ఆగని దగ్గు: వారాలు గడిచినా దగ్గు తగ్గకుండా, రక్తం పడుతున్నట్లయితే అది కేవలం ఇన్ఫెక్షన్ కాకపోవచ్చు. గొంతు, ఊపిరితిత్తులు, థైరాయిడ్ క్యాన్సర్‌కు సూచన అనుకొని జాగ్రత్తపడటం మంచిది.



అజీర్తి-మింగడంలోఇబ్బంది: ఆహారం మింగడంలో ఇబ్బందిగా ఉన్నా,ఛాతీలోమంట, అజీర్తి సమస్యలుదీర్ఘకాలంగా ఉంటే,వెంటనే అప్రమత్తం అవ్వాలి. అది గొంతు,కడుపు,అన్నవాహికక్యాన్సర్‌కు దారితీయొచ్చు.

విసర్జన వేళల్లో మార్పులు: మల విసర్జన సమయాల్లో మార్పులు, అతిసారం, మలబద్ధకం, మలంలో రక్తం, మూత్రంలో మంట మొదలైనవి మూత్రాశయ, పెద్దపేగు, వీర్యగ్రంథి క్యాన్సర్ లక్షణాలు. వీటిలో ఏవి ఎక్కువ రోజులున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.

విపరీతమైన నొప్పి: ఎముకలు, క్లోమం, అండాశయాల్లో క్యాన్సర్ ఉన్నప్పుడు.. కడుపు, వీపు లేదా కీళ్లలో నొప్పి విపరీతంగా ఉంటుంది. రోజులు గడిచినా ట్యాబ్లెట్లతో తగ్గకుంటే, వైద్యుణ్ని కలవడం అవసరం.

రాత్రుళ్లు చెమటలు: తరచూ జ్వరం, రాత్రుళ్లు చెమటలు పట్టడం, వరుసగా ఇన్ఫెక్షన్లు లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలు అయ్యుండొచ్చు. ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన కంగారు పడాల్సిన అవసరం లేదు. ఇవి దీర్ఘకాలం కొనసాగితే మాత్రం జాగ్రత్తపడటం తప్పనిసరి. కీడెంచి మేలెంచడం మంచిది కదా! ఈ తరహా లక్షణాలు వారాల తరబడి అలాగే కొనసాగుతూ ఉంటే.. వైద్యుణ్ని సంప్రదించడం తప్పనిసరి. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోకుండా ఉంటుంది.

# యువతలో గుండెపోటులు ఎందుకు..



హైదరాబాద్, : ఇటీవల ఉప్పల్‌లో ఓ యువకుడు బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి కారణం అతడికి సడన్ కార్డియాక్ అరెస్ట్ కావడమే. సికింద్రాబాద్‌కు చెందిన 24ఏళ్ల యువకుడు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ఇటీవల గుండెపోటుతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇక్కడా గుండెపోటే కారణం. ఇలా ఇటీవల చాలామంది యువకులు ముఖ్యంగా 30 ఏళ్లలోపే గుండెపోటుకు గురవుతున్నారు. వీటన్నిటికీ కారణాలేంటి? ఈ యువత గుండెకు ఏమైంది. అంత వీక్‌గా మనోళ్లు ఉన్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం కానున్నాయి. తమ దగ్గరికి వచ్చే గుండె జబ్బు బాధితుల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని హృద్రోగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఒకప్పుడు 50, 60 ఏళ్ల వయసు దాటిన వారిలోనే కనిపించే గుండె జబ్బులు.. ఇప్పుడు 20-30 ఏళ్ల వయసు వారిలోనూ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తున్నారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, కండరాల వాపు వంటి వాటితో పాటు అంతకుముందు కుటుంబంలో ఎవరికో ఒకరికి ఈ జబ్బులు ఉంటేఈ పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. చిన్నప్పటి నుంచే జంక్ ఫుడ్‌ను అధిక మొత్తంలో తీసుకుంటుండటం వల్ల కొవ్వు శాతం పెరిగి గుండె స్పందనల్లో తేడాలొస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరికి పుట్టుకతోనే గుండె జబ్బులు వస్తాయంటున్నారు. ఇక మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం చేసే వారిలోనూ గుండె సమస్యలొచ్చే ముప్పు అధికమని అంటున్నారు. అందుకే 25 ఏళ్లు దాటినప్పటి నుంచే గుండె ఆరోగ్యాన్ని తెలిపే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. చిన్న వయసులోనే క్రీడాకారులు ఇలాంటి ఆకస్మిక మరణానికి గురైతే హెచ్‌సీఎం- హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి కారణం అయి ఉంటుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో గుండె కండరాలు లావుగా ఉంటాయి. ఇది వంశపారంపర్యంగా వచ్చి ఉంటుంది. వ్యాయామం చేసే సమయంలో గుండె నిమిషానికి 210 సార్లకంటే ఎక్కువగా కొట్టుకోవడం ద్వారా దాని చలనం ఆగిపోయి.. రక్తప్రసరణ జరగకుండా చనిపోతారు. యువకుల్లోనే ఇలాంటివి కనిపిస్తాయి. అథ్లెట్లు, క్రీడాకారులు కొన్ని రకాల స్టెరాయిడ్లు వినియోగించినా కండరాలు అధికంగా సంకోచ వ్యాకోచాలకు గురై ఒక దశలో ఆగిపోయి చనిపోతారు. వ్యాయామానికి ముందు యువకులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. తల్లిదండ్రులకు ఇతర రక్తసంబంధీకులకు గుండెజబ్బులు ఉంటే వారు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే మధుమేహం, అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి, కొవ్వు పేరుకుపోయి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. షుగర్ ఉంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ ముప్పు ఉంటుంది. కొవిడ్ వైరస్ గుండె కండరాలకు వాపు కలిగించవచ్చు. ఇది కూడా గుండె పోటు ప్రమాదాన్ని పెంచవచ్చు. యువతలో గుండెపోటు నివారించడా నికి పండ్లు, కూరగాయలు, చేపలు, చికెన్, తృణధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు డాక్టర్లు. రోజూ ఎక్సర్‌సైజులు చేయాలని సూచిస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు నడుస్తూనో.. వ్యాయామం చేస్తూనో.. గుండెనొప్పితో కుప్పకూలిపోతు న్నారు. కార్డియాక్ అరెస్టు కావడమే ఇలాంటి ఘటనలకు కారణం. రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉన్నా.. ముందే గుర్తించకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆహారం ఊపిరితిత్తులకు చేరడం వల్ల రక్తనాళాల్లో అడ్డుపడి మృత్యువాత పడతారు. స్టెరాయిడ్లు వాడకూడదు. చిన్న వ్యాయామాలకైనా.. పరిగెత్తినా అలసటగా ఉంటే వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. సడన్ స్ట్రోక్ వచ్చే వారిలో సగం మంది ఆస్పత్రికి చేరకుండానే మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారు.. అప్పుడు తక్షణ చికిత్స అందిస్తే బాధితుడి కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలంటున్నారు వైద్యులు.

# రాత్రి పూట యాలకుల పాలను తాగితే ఎన్నో లాభాలు..



యాలకులు మన వంట ఇంట్లో సుగంధ ద్రవ్యాలుగా ఎప్పటి నుంచో ఉన్నాయి. మసాలా వంటకాల్లో యాలకులను ఎక్కువగా వేస్తుంటారు. చికెన్, మటన్ తోపాటు శాకాహార మసాలా వంటకాలు, స్వీట్లలో యాలకులను ఉపయోగిస్తారు. దీంతో వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే యాలకులను రాత్రి పూట పాలలో మరిగించి ఆ పాలను తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. యాలకుల పాలను రోజూ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. యాలకుల పాలను తాగడం వల్ల ట్రిప్టోఫాన్ లభిస్తుంది. ఇది ఒక అమైనో యాసిడ్. నిద్రను ప్రేరేపిస్తుంది. శరీరంలో సెరొటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి ఉన్నవారు రాత్రి పూట యాలకుల పాలను తాగితే ప్రయోజనం ఉంటుంది.

మానసిక ఆరోగ్యానికి..: యాలకుల పాలను తాగడం వల్ల నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి డిప్రెషన్ నుంచి బయట పడతారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా మారి యాక్టివ్ గా ఉంటుంది. మరుసటి రోజు ఉత్తేజంగా పనిచేస్తారు. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ, కడుపు నొప్పి ఉన్నవారు ఈ పాలను తాగితే ఎంతగానో ప్రయోజనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. యాలకుల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో

## కచ్చితంగా రోజూ తాగండి..!

కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

బీపీ తగ్గేందుకు..: యాలకుల్లో పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తాయి. యాలకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. యాలకుల పాలను తాగడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షించుకోవచ్చు. గుండె సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా గుండె పోటు రాకుండా ఉంటుంది. యాలకుల్లో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకుల పాలను సేవిస్తే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

వాపులు, నొప్పులకు..: యాలకుల పాలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ సమస్య తగ్గుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలకుల పాలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. క్యాల్షియం, ప్రోటీన్లు, విటమిన్ డి, అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా రక్షిస్తాయి. ఎముకలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మెటబాలిజం పెరిగేలా చేస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఒక కప్పు పాలలో 2 లేదా 3 యాలకులను వేసి బాగా మరిగిస్తే యాలకుల పాలు రెడీ అవుతాయి. కాస్త తేనె కలిపి తాగితే రుచిగా ఉండడమే కాదు, అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

# పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలం



ఈ సీజన్‌లో సహజసిద్ధంగా లభించే పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుట్టగొడుగుల్లో సెలీనియం, విటమిన్ సి, కోలిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లతో పాటు, పుట్టగొడుగుల్లో ప్రోటీన్, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఫైబర్ కూడా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిసి కణం, కణజాల నష్టాన్ని నిరోధించడంలో సహాయ పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. ఇందులో ఉండే విటమిన్ డి ఎముకలు, కీళ్ల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. పుట్టగొడుగుల్లో ఎర్గోస్టెరాల్ అనే 'ప్రోవిటమిన్' ఉంటుంది. ఇవి సూర్యరశ్మికి గురైన తర్వాత విటమిన్ డిగా మారుతుంది. విటమిన్ డి సాంద్రతను పెంచడంలో ఇది సహాయపడుతుంది. పుట్టగొడుగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, బి-కాంప్లెక్స్ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి.

బీటా-గ్లూకాన్ అనేది పుట్టగొడుగుల్లో సాధారణంగా కనిపించే ఒక కరిగే ఫైబర్. ఈ కరిగే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుట్టగొడుగుల్లో గ్లూటాతియోన్, విటమిన్ సి, సెలీనియం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మంపై ముడతలు రాకుండా సహాయపడతాయి.

# రుద్రమ నగర్‌లో 25 వసంతాల గణపతి నవరాత్రుల వేడుకలు

## నవరాత్రుల వేడుకల్లో బహుమతులు

## 24 వసంతాల గణపతి నవరాత్రుల అనుభవాలు తెలిపిన అధ్యక్షుడు హనుమంతరావు





**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలో గల రంగసాయిపేటలోని రుద్రమనగర్-1, కాలనీ ప్రజలు గత 24 సంవత్సరములుగా కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవములు నిర్వహిస్తున్నాం ఈ నవరాత్రులలో స్థానిక పురోహితులు వెలిదె నరసింహామూర్తి, ప్రభాకర్ శాస్త్రి గార్ల ఆధ్వర్యములో భక్తి, శ్రద్ధలతో పూజలు ఘనముగా జరుగుటకు కాలనీ వాసులు, కాలనీ ఇళ్లల్లో కిరాయికి ఉన్న వారు కూడా సహకారాలు అందించారు వారికి కమిటి తరుపున ధన్యవాదాలు తెలిపారు. గణపతి నవరాత్రి వేడుకల్లో శ్రీశ్రీశ్రీ వెల్లిదే ప్రభాకశాస్త్రి మరియు భార్గవ శాస్త్రి గార్లు, కాలనీ వాసులలో భక్తి భావనను గమనించి పూజా కార్యక్రమానికి పారితోషకము ఎక్కువ ఆశించక, హిందూ సాంప్రదాయ పద్ధతిలో పూజలు జరుపుటకు ఎక్కువ వ్యవధి తీసుకొని వారి యొక్క మధురమైన కంఠ ధ్వనితో మమ్ములను ఎంతో సంతోష పరచుచున్నారు. వారికి మా కాలనీ వాసులు, కమిటివారు వారికి బ్రాహ్మణ దంపతుల పూజ మరియు బ్రాహ్మణ పాద పూజా కార్యక్రమాన్ని నిర్వహించి నూతన పట్టు వస్త్రాలను బ్రాహ్మణ దంపతులకు సమర్పించడం జరిగినది. వారి పాదా పూజ అనంతరం పాదాభివందనాలు చేశారు. గణపతి నవరాత్రుల వేడుకలు జరుపుకొను ఈ సంవత్సరము 25వ సంఖ్యకు కొంత విషేషము ఉంటుంది కాబట్టి. ఈ సంత్సరము ఘనముగా జరుపుకోవాలని కాలనీలోని ప్రతి ఇల్లు మామిడి తోరణాలతో కాలనీ వీధులలో మైక్ లు ఏర్పాటు చేసి గణపతి నామస్మరణతో పండుగ వాతావరణము కనిపించేలా స్త్రీలు, పిల్లలు, పెద్దలు అందరు ఆధ్యాత్మిక ఉట్టేపడేలా గణపతి దేవుని వేడుకల్లో ఉ త్సాహముచూపించి ఘనంగా జరుపుకోవాలని కమిటీ బాధ్యులు తెలిపారు గణపతి యొక్క విశిష్టత

వేద, పురాణ, ఇతిహాస కాలాల నుంచి ఆధునిక కాలం వరకు గణపతి ఆరాధన విస్తృతంగా జరగటం తెలిసిదే, వినాయక శబ్దానికి విశిష్టమైన వాడని నాయకులు లేనివాడని అర్థం. గణపతి జ్ఞానానికి అధిదేవత, గణాలకు అధిపతిగా పేరు సార్ధకమైనది. మానవులందరికి మంచి చేసే వారిని గణపతి ,మానవునిలోని చెడులను హరించే వాడిని గణపతి అని, వినాయకుడని పేరు, వినాయకునికి రోగ హరశక్తి ఉంది. తను ఆరాధించేవారిని గణపతి ఎల్లవేళలా కాపాడుతుంటాడు.

గణపతికి ప్రీతికరమైనవి

గణపతికి మూడువత్తులతో దీపారాధన ప్రశస్తం.

గణపతి ప్రతిమను ఉత్తర ముఖంగా ఉంచడం మంచిది. లిగుంజీళ్ళు తీస్తే గణపతి ప్రసన్నుడౌతాడు.

ఇంటిలో వాస్తు దోషం ఉందని తెల్సి తొలగించుటకు సాధ్యం కానప్పుడు దోషం ఉన్న ప్రదేశంలో పసుపుకొమ్ముతో లేదా తెల్ల జిల్లేడు పేరుతో రూపొందించిన వినాయకుని ప్రతిమను ఉంచి రోజు పూజ చేసిన దోషము తొలగుతుంది.

ఏదైన ముఖ్యమైన పనిమీద బయటికి వెళ్ళేటప్పుడు వక్రతుండా మహాకాయ కోటిసూర్య సమప్రభం నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా అని చదువుకొని వినాయకునికి నమస్కరించి వెళితే కార్యయం విజయం కలుగుతుంది. గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుపులేటి హనుమంతరావు మాట్లాడుతూ రుద్రమనగర్ గణపతి ప్రతిష్ఠకు కారణం.. 2000-2001లో నేను ఇల్లుకట్టుకుంటున్న సమయంలో పంతగాని వెంకన్న కొంతమంది యువకులతో గణపతి చందాకు వచ్చినారు. రూ 116-00 యివ్వబోయాను. వారు నిరాకరించినారు 1116-00 ఇవ్వాలని డిమాడ్ చేసినారు వెంకన్న టీచరుగా మాకు ముందే పరిచయస్తుడు, అయినా ఆయన కుండా తప్పని సరిగా యివ్వాలన్నారు. తప్పని పరిస్థితిలో బాధతో యిచ్చినాను. అప్పట్లో రూ 1000/- అంటే చాలా ఎక్కువ తర్వాత ప్రతిష్ఠరోజున పూజకు పిలుపురాగా పోయినాను. పూజా శుక్లం భరదరం, స్లోకంతో మరి రెండు శ్లోకాలు చెప్పి ముంగించి వెళ్ళిపోయినారు. నాకు చాలా భాద కలిగింది. ఇక సాయంత్రము పరిస్థితి చాలా ఘోరముగా వున్నది. 2002 మొదలు యిప్పటి వరకు స్వామివారి మందిర నిర్మాణము మరియు నిత్యపూజా కార్యక్రమములు చక్కగా జరుపుటకు శ్రమదానము చేసినటువంటి రాచమల్ల రాకేష్, సతీష్ (అనిత పిల్లలు) వారి సహకరించిన తోటి యువకులకు దేవుని అనుగ్రహము మరియు కాలనీలోని పెద్దల ఆశీస్సులు యల్లవేళల పొందగలరు. స్వామి వారి విగ్రహ దాతలు మొదటి సారిగా 2018 సం॥లో కొంతం వెంకన్న - స్వప్న దంపతులు

2022 సం॥ నుండి 2024 వరకు వరుసగా మూడు సంవత్సరములు ఉశిల్ల రాము. 2025 సం॥ లో బోడక్రిష్ణ - సుజాత సమర్పించినారు. ఈవేడుకల్లో అన్నదానమునకు బియ్యము మొదటి సారిగా ఆకుల మహేందర్ మంజుల దంపతులు. 2025లో కొంగరి లక్షినారాయణ 100 కిలో॥ల సమర్పించగా, ఘనపురం వెంకటేశం 50 కిలోలు సమర్పించినారు. 2025లో మినుకూరి నాగమణి (మనీషా), తిరుపతిరెడ్డి కిరాణం సామాను15,000/-లు సమర్పించారు. అన్నదానమునకు స్వీట్లు మొదటి సారిగా కొంగరి లక్ష్మినారాయణ సమర్పించినారు.

2024లో మట్లపల్లి దేవేందర్ - సంధ్య దంపతులు సమర్పించారు.

2025లో బాలగోని వెంకటేశ్వర్లు గారి అల్లుడు బత్తిని రాజేస్ 35 కిలోలు సమకూర్చినారు. స్వామివారికి లడ్డు ప్రసాదము మొదటిసారిగా మార్త ప్రవళిక - మనోహర్ 8కిలో లడ్డు సమర్పించారు.

2023లో కూరపాటి సమ్మయ్య - సుబద్ర దంపతులు సమర్పించారు.

2024-2025లో కొంగరి లక్ష్మినారాయణ 10 కిలో లడ్డు సమర్పించారని తెలిపారు. ప్రతి సంవత్సరము నవరాత్రి వేడుకల్లో కూచిపూడి నాట్యాలు, బుర్రకథలు కుంకుమార్చన, దంపతుల పూజా కార్యక్రమాలు నిత్యము నిర్వహించాము అందులో భాగంగా ప్రతి ఏటా విశ్వహిందూ పరిషత్ నిర్వహించే గణపతి వేడుకల్లో సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించే మండపాలకు బహుమతులను అందజేసేవారు అందులో మా గణపతి మండపానికి బహుమతులను గెలుపొందామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రుద్రమనగర్ గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసుపులేటి హనుమంతరావు కొంగరి లక్ష్మినారాయణ కర్నె వేణుగోపాల్ బత్తుల సుదర్శన్ ఆకుల మహేందర్ మట్టపెల్లి దేవేందర్ రాచమల్ల రాకేష్ రాచమల్ల సతీష్ గుండు దిలీప్ కుమార్ పసుపులేటి పూర్ణచశీదర్ రావు పోగుల సుతేజ్,సిద్దార్థ బోడ కృష్ణ, రాజ్ కుమార్, కొంతశీ వెంకన్న, బోగోజు రాజేష్, కుషాల్, అశ్విన్, పవన్ గణపురం వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు ఇందిరమ్మ టవర్స్ నిర్మించాలి..

## అసెంబ్లీలో ఎమ్మెల్యే నాయిని



**ప్రత్యక్ష సాక్షి... హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి**

వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని పట్టణ ప్రాంతాల్లో పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న గృహ సమస్య లను వరంగల్ పశ్చిమ నియో జకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ శాసనసభలో ప్రస్తావించారు. పట్టణ ప్రాంతా ల్లో ఇళ్ల నిర్మాణానికి అవసర మైన స్థలాలు అందుబాటులో లేకపోవడంతో అనేక మంది పేదలు సొంత ఇల్లు నిర్మించు కోలేక ఇబ్బందులు పడుతు న్నారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు కాలనీ సమస్య ను ప్రత్యేకంగా ప్రస్తావించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్--హనుమకొండ నగర ప్రాంతంలో సుమారు 40--50 సంవత్సరాల క్రితం నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలనీలోని ఇళ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. సుమారు వెయ్యి ఇళ్లతో ఉన్న ఈ కాలనీ నగరంలోని కీలక ప్రాంతంలో ఉందని, కాలనీని ఆధునిక అవసరాలకు అనుగుణంగా పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. పాత ఇళ్లను రెనోవేషన్ చేయడమా, లేక అవసరమైతే వాటిని తొలగించి ఆధునిక బహుళ అంతస్తుల భవనాలను నిర్మించడమా అనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిం చాలని ఎమ్మెల్యే కోరారు. ఒకే ప్రాంతంలో ఎక్కువ మంది ప్రజలకు ఇళ్లను అందించే విధంగా టవర్స్ నిర్మాణం చేపడితే స్థల సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు, పాత కాలనీకి కూడా కొత్త రూపు తీసుకురావచ్చని సూచించారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని కొంతమంది లబ్ధిదారులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొందరు ఆ మొత్తాన్ని చెల్లించ లేక పోయారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆర్థిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుని అటువంటి వారికి మరోసారి అవకాశం కల్పించి,వన్‌టైమ్ సెటిల్‌మెంట్ సౌకర్యాన్ని అందించాలని కోరారు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమం తరహాలోనే రాష్ట్రంలోని అన్ని కార్పొరేష న్లలో హౌసింగ్ బోర్డు స్థలాలు అందుబాటులో లేని నిరుపే దలకు బహుళ అంతస్తుల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఇందులో భాగంగా వరంగల్-- హనుమకొండ ప్రాంతానికి కూడా ఇందిరమ్మ టవర్స్ మంజూరు చేసి, అర్హులైన పేదలకు సొంత గృహాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సభలో ప్రస్తావించిన హౌసింగ్ సమస్యలపై సంబం ధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోని కార్పొరేషన్లలో నిరుపేదలకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నా మని,అందులో భాగంగా వరంగల్-- హనుమకొండలో కూడా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టే అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. అలాగే హౌసింగ్ బోర్డు కాలనీకి సంబంధించిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అంశా న్ని కూడా పరిశీలించి అవసర మైన చర్యలు తీసు కుంటా మని మంత్రి సభలో సమాధా నం ఇచ్చారు.

# వర్ధన్నపేట ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు వెంటనే ప్రారంభించాలి..

## అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు




**ప్రత్యక్ష సాక్షి... హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి**

వర్ధన్నపేట నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ఇంతవరకు ప్రారంభంకాక పోవడంపై వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని విద్యార్థు లకు నాణ్యమైన, ఆధునిక విద్యను అందించాలనే ఉద్దేశంతో వర్ధన్నపేట నియో జకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 200 కోట్ల మేర పరిపాలనా అనుమతులు మంజూరు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఎదురుచూపులు నెలకొన్నా యని సభ దృష్టికి తీసుకెళ్లారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పను లను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. వర్ధన్న పేట నియోజకవర్గంలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ, పేద,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కీలకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ప్రభుత్వం ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను వేగవంతం చేసి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిం చాలని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉచిత బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం ప్రవేశ పెట్టడం అభినందనీ యం,ముఖ్యంగా గర్ల్స్ హాస్టళ్ల లో భవన నిర్మాణాలు కాంపౌం డ్ వాల్స్ ఇతర మౌలిక వసతు లతో పాటు రాత్రి వేళలు కూడా సెక్యూరిటీ సిబ్బందిలను ఏర్పాటు చేయాలని సభలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

# ఈ వర్కింగ్ సీజన్‌లోనే 'హ్యామ్' రోడ్ల ఒప్పందాలు పూర్తి చేసి పనులు ప్రారంభించాలి..

## అసెంబ్లీ జీరో అవర్‌లో ప్రభుత్వాన్ని కోరిన.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రత్యక్ష సాక్షి.. హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి**

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల రహదారుల రూపురేఖలు మార్చేందుకు ఉద్దేశించిన 'హ్యామ్' (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణ పనుల ను వెంటనే ప్రారంభించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశాలలో భాగంగా నిర్వహించిన 'జీరో అవర్'లో హ్యామ్ రోడ్ల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల పరిధిలోని వేల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధికి హ్యామ్ పథకాన్ని తీసుకు వచ్చిన ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు పిలిచి, అన్ని రకాల ముందస్తు అనుమతులు మంజూరు చేసిందని అయితే, కాంట్రాక్టర్లతో ప్రభుత్వం ఇంకా అధికారిక అగ్రిమెంట్లు చేసుకో కపోవడం వల్ల క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కాలేదని సభ దృష్టికి తెచ్చారు..

అక్టోబర్ నుంచి రోడ్డు నిర్మాణాలకు అత్యంత అనుకూలమైన వర్కింగ్ సీజన్ ప్రారంభమ వుతున్నందున, దసరా పండుగ లోపే అగ్రిమెంట్ల ప్రక్రియను ముగించాలని కోరారు. పనులు మొదలయ్యాక కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగకుండా ముంద స్తుగానే నిధులను సమకూర్చు కోవడానికి ముందస్తు చర్యలు తీసుకో వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అడిగిన ప్రశ్నకు రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తక్షణమే స్పందిస్తూ వివరణ ఇచ్చారు. హ్యామ్ ప్రాజెక్టు కింద చాలావరకు అగ్రిమెంట్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. వచ్చే 15 రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో రోడ్ల పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ?ఈ ప్రాజెక్టుకు అవసర మైన నిధుల సమకూర్పుపై ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నిరం తరం సమీక్షిస్తున్నారని వెల్లడిం చారు. ఇప్పటికే ఆర్బీఐ ,హడ్కో నుంచి రుణ అనుమతులు లభించాయని,నిధుల సమస్య లేదని చెప్పారు. ఈ వర్కింగ్ సీజన్‌లోనే ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల పరిధిలోని రహదారుల పనుల న్నింటినీ వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సభకు వెల్లడించారు.

# స్వయం ఉపాధి శిక్షణలు మహిళల ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడతాయి : డాక్టర్ అనితా రెడ్డి



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ఎఫ్. ఎం. ఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల అభివృద్ధి సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు యమడాల, హను కాంత్ అధ్యక్షతన, కొండపర్తి గ్రామం హన్మకొండ జిల్లా లోమహిళలు టైలరింగ్ కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు సర్టిఫికెట్ అందజేత కార్యక్రమం, అదేవిదంగా నూతనంగా 40 మంది కొండపర్తి గ్రామం లోని పేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి మరియు ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యునిట్ సి. ఐ రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడు తూ స్వయం ఉపాధి శిక్షణలు మహిళల ఆర్థికాభి వృద్ధికి ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని వాటిని వినియోగించుకొని మహిళలు వారి కాళ్ళపై వారు నిలబడా లని అన్నారు, మహిళాభి వృద్ధి లోనే దేశాభివృద్ధి దాగి ఉందని, ఒక మహిళ ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం అంతా బాగుం టుందని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, చక్కని నైపుణ్యం పొందిన వారికి ప్రభుత్వం లోను సౌకర్యాలు అందిస్తుందని, మహిళా గ్రూపుల సహకారం తో వ్యాపారం మొదలు పెట్టుకొని పైకి ఎదగవచ్చని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, మహిళా సాధికారత, మహిళల బద్రత విషయంలో తమ డిపార్ట్మెంట్ ఎప్పుడు ముందుంటుందని, సైబర్ నేరగాళ్ళ వలలో పడవద్దని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని,సి.ఐ రమేష్ అన్నారు. అనంతరం అతిథుల చేతులమీదుగా టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్స్ అందజేసారు, కొత్తగా శిక్షణ మొదలు పెడుతున్న వారికి ఉచితంగా టైలరింగ్ మెటీరి యల్ అందజేసారు,ఈయొక్క కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, సి.ఐ రమేష్, ఎఫ్. ఎం. ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ కరుణ, అజయ్, హనుకాంత్, వార్డ్ మెంబెర్స్, కట్కూరి, స్వాతి, కట్ట, సంబరాజు, మాజీ సర్పంచ్, కట్కూరి, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్గిమల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం

**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో ఈరోజు గ్రామపంచాయతీ వద్ద స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్ణయించబడడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్ స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్. జిపిఓ కిషన్ గ్రామ శాఖ అధ్యక్షులు సట్ల ఎల్లయ్య మాజీ సర్పంచ్ కొలగాని మల్లయ్య డీలర్ ఎండి అంకుష్ ఆశ వర్కర్లు కట్ట మంజుల మల్లెత్తుల మహేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# గణనాథుని సన్నిధిలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని మున్సిపల్ గంగాపురి లోని అంబేద్కర్ యూత్ గజానన్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు దంపతులు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ప్రార్థించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ గజానన్ మండలి సభ్యులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com